# ప్రజల ఆశీర్వాదంతో 80 సీట్లు గెలుస్తాం



హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

- కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే..
- బీఆర్‌ఎస్ పాలనలో సుస్థిర పాలన
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 25 : ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో 80 సీట్లు గెలుస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ధీమా వ్యక్తంచేశారు. శనివారం హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే వారి చేతుల్లో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో మత ఘర్షణలు, బాంబు పేలుళ్లు, కర్ఫ్యూలు, ప్రజల మధ్య వైషమ్యాలు పెరిగి, రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్‌లో అధికారం, పదవుల కోసం కొట్లాడుకునే నాయకులు ఉన్నారని, ప్రజలకు సేవ చేసేవారు లేరని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పాలనలో మత కలహాలు, బాంబు పేలుళ్లు లేవని, ప్రజలంతా ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వ్యవసాయం గురించి అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు రేపు పాలన ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లు సరిపోతాయని చెప్పడం వారి అవగాహన లోపానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు ఎప్పుడో తిరస్కరించారని, తెంలగాణను అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ వైపే ప్రజలు ఉన్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలకు మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ నాయకులను అడ్డుకోండి



హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్

- దళితులంతా బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారు..
- దళితబంధు, 24 గంటల కరెంట్ మీరు పాలించే రాష్ట్రాల్లో చూపిస్తారా..?
- పీవీని అవమానించిన కాంగ్రెస్
- గౌడకులస్తులకు పొన్నం ద్రోహం చేశారు..
- హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 25 : దళితులకు న్యాయం చేయని కాంగ్రెస్ నాయకులను దళితవాడలకు రాకుండా అడ్డుకోవాలని హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితబంధును చూపెడుతారా..? 24గంటల కరెంట్ మీ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా..? దమ్ముంటే నిరూపించాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. హుస్నాబాద్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేక అబద్ధాలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులపై ధ్వజమెత్తారు. మీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చూపిస్తే తక్షణమే మా పదవులకు రాజీనామా చేసి, సన్యాసం పుచ్చుకుంటామన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహరావును అవమానించిన విషయాన్ని మరిచిపోయి హుస్నాబాద్ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఆయన గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 55 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పాలనలో దళితులు, పేదలు ఎందుకు అభివృద్ధి చెందలేదనే విషయాన్ని సమాధానం చెప్పాలన్నారు. దేశంలో కుల వివక్షత పెరగకుండా దళితులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ దళితబంధును తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గౌడ కులస్తుల గురించి ఎన్నడూ మాట్లాడని పొన్నం ప్రభాకర్‌గౌడ్ తన సామాజిక వర్గం కరీంనగర్‌లో వేలాదిగా ఉన్న హుస్నాబాద్‌కు ఎందుకు వచ్చారో సమాధానం చెప్పాలన్నారు. సైదాపూర్ మండలంలోని సర్వాయిపాపన్న గుట్టను లీజ్‌కు తీసుకున్న విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు మరిచిపోలేదనే విషయాన్ని పొన్నం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో ఎల్కతుర్తి ఎంపీపీ మేకల స్వప్న, వ్యవసాయ మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, చౌటపల్లి సర్పంచ్ రమేశ్, పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల బీఆర్‌ఎస్ దళిత నాయకులు పాల్గొన్నారు.



నందారంలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మంగ

# మూడోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలి

### -ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ భూక్యా మంగ

అక్కన్నపేట, నవంబర్ 25 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను ముచ్చటగా మూడోసారి ఆశీర్వదించాలని జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. శనివారం మండలంలోని నందారం, మల్‌చెర్వుతండా, రేగొండ, గోవర్ధనగిరి గ్రామాల్లో ఆమె స్థానిక బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ పార్టీ, వ్యతిరేక పార్టీలకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ జడ్పీటీసీ మాలోత్ రామచంద్రం, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శోభారాణి, రమ, నిర్మల, లింగాల శ్రీనివాస్, గుగులోత్ తిరుపతినాయక్, రాజునాయక్, గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌడ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి

# గౌడ కులస్తుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ కృషి

- సతీశ్‌కుమార్‌కు గౌడ సంఘం సంపూర్ణ మద్దతు
- గౌడ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్

భీమదేవరపల్లి, నవంబర్ 25: గౌడ కులస్తుల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని గౌడ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ముల్కనూరులో గౌడ ప్రతినిధుల నియోజకవర్గస్థాయి సమావేశాన్ని శనివారం జడ్పీటీసీ వంగ రవి, కేడీసీసీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్‌గౌడ్ కుల సంఘాలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. నాటి నుంచి నేటి వరకూ హుస్నాబాద్ నియోజకవర్గంలో కుల రాజకీయాలు ఏ నాయకుడు చేయలేదన్నారు. గౌడ కులస్తుడిని బీసీ కార్డు పేరుతో నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఎప్పుడైనా పొన్నం ప్రభాకర్ పూలమాల వేశారా అన్ని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం కమ్యూనిటీ హాళ్లు నిర్మించిందన్నారు. తాటి సుంకం రద్దు చేసిందని, గీతబంధు పథకాన్ని ప్రవేశపెట్టి తమ జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. సర్వాయి పాపన్న చరిత్ర తెలియని పొన్నం ప్రభాకర్ గౌడ కులస్తులకు చేసిన పనులేందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హుస్నాబాద్, అక్కన్నపేట, భీమదేవరపల్లి, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి మండలాల్లోని గౌడ సంఘం నాయకులు పూదరి రాజేశ్వరి, బొమ్మగాని అనురాధ, పరశురాం, రాజేశం, చెప్యాల శ్రీనివాస్, అనగాని వీరన్న, శ్యామ్‌సుందర్, కుమారస్వామి, మూలరాము, పైడిపల్లి రవీందర్, మంద సురేశ్, రంగు యాదగిరి, ముంజ ప్రకాశ్, బూరుగు శ్రీకాంత్, తాళ్ల జయంత్, గడ్డం వెంకన్న, వంగ కృష్ణమూర్తి, కాసగోని జనార్దన్, బైరి రాజు, వంగ శ్రీనివాస్, నల్లగోని రాజు, బుర్ర సమ్మయ్య, సింగం సమ్మన్న, నోముల రాజు, కోతి శేఖర్, తాళ్లపల్లి వీరేశం, దూడల సారయ్య, రవీందర్, నోముల రమేశ్, వెంకన్న, కనుకయ్య, వంగ శ్రీనివాస్, తిరుపతి, రాజయ్య, పర్శురాములు, కొండ తిరుపతి పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేయాలి

కోహెడ, నవంబర్ 25 : మండలంలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి నారాయణపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బస్వాపూర్‌లో కొక్కుల సురేశ్, కొక్కుల రమేశ్ ఇంటింటి ప్రచారం చేశారు.



కోహెడలో ప్రచారం చేస్తున్న బండ వెంకటస్వామి

# బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ వార్డు కౌన్సిలర్



వేణుయాదవ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 25 : మున్సిపల్ 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ మ్యాదరవేని వేణు యాదవ్ శనివారం రాత్రి హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వేణుతోపాటు ఆయన అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొజ్జ హరీశ్, గోవిందు రవి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, చిట్టి గోపాల్‌రెడ్డి, దొంతరబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

హుస్నాబాద్, నవంబర్ 25 : హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఏఐఎస్‌బీ నాయకులు 200 మంది శనివారం గవ్వ వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సైదాపూర్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, రాగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్